**ANDHRA PRADESH STATE HAJ COMMITTEE**

3rd Floor, # 39-3-2, R K Plaza, Mosque Street, Labbipet, ViJayawada, AP

No. /PRO/APSHC/2020 25-10-2019

## పత్రికా ప్రకటన

# విశాఖపట్నం జిల్లాలో 2 హజ్ ఇ-సేవా సెంటర్‌లు

ఆన్ లైన్‌లో ఫ్రీగా హజ్ దరఖాస్తులు నింపడానికి ఎ.పి. స్టేట్ హజ్ కమిటీ విశాఖపట్నం జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో 2 చోట్ల హజ్ ఇ-సేవా సెంటర్‌లను ఏర్పాట్లు చేసింది. హజ్ ఇ-సేవా సెంటర్ నిర్వాహకుల వివరాలు:

1. యాసిన్ హజ్ వెల్ఫేర్ సొసైటీ, అధ్యక్షుడు అల్‌హాజ్ ముహమ్మద్ అహ్మదుల్లాఖాన్, 9848195722
2. అల్‌హాజ్ రహ్మతుల్లా బేగ్, జనరల్ సెక్రటరీ, యాసిన్ హజ్ వెల్ఫేర్ సొసైటీ 9348195722

విశాఖపట్నం జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు ~~ఈ~~ హజ్ ఇ-సేవా సెంటర్‌ల సేవల్ని ఉచితంగా ఉపయోగించుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు భర్తీ చేసుకోవాలని డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పట్టుదల వల్లే 2020 హజ్ యాత్ర విజయవాడ ఎయిర్‌పోర్ట్ నుంచి సాధ్యమైందని, విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచే హజ్ యాత్రకు వెళ్ళాలని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, డిప్యూటీ సి.ఎం. అంజద్‌బాషా పిలుపునిచ్చారు. సంవత్సర ఆదాయం మూడు లక్షల కంటే తక్కువగా వున్నవారికి 60 వేల రూపాయలు, మూడు లక్షల కంటే ఎక్కువ ఉన్నవారికి 30 వేల రూపాయలు ఆర్థికసహాయం అందించడానికి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోందని ఆయన తెలిపారు. 48 గంటల ముందు హజ్‌క్యాంప్‌కు వచ్చే యాత్రికులకు అవసరమైన వసతి, భోజనం తదితర అన్ని సదుపాయాల్ని ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సి.ఎం. తెలిపారు. హజ్ దరఖాస్తు నింపడానికి చివరి తేదీ నవంబర్ 10 2019. దరఖాస్తు ఫీజు 300/-.

ఉమ్రాకు వెళ్ళడం సున్నత్. హజ్‌యాత్ర చేయడం ఫర్జ్. హజ్ యాత్రకు వెళ్ళే స్థోమత వుంటే తప్పని సరిగా హజ్ విధి నెరవేర్చాలి. మన రాష్ట్రం నుంచి సుమారు 3 వేల మందికి వెళ్ళే అవకాశం వుంది. కాబట్టి ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అల్లాహ్ ఆశీసులు పొందాలని ఎపి స్టేట్ హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్.అబ్దుల్ ఖాదిర్ విజ్ఞప్తి చేశారు.

- డా.ఫజులుల్లాఖాన్, పి.ఆర్.వో. 8309321959